# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 175 | వరంగల్ | మంగళవారం, 31 మార్చి 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







## పాలకుర్తి మద్యం షాపుల్లో


# కేఎఫ్ బీర్లు కరువు

- కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- ఒక్క పాలకుర్తిలోనే ఎందుకు ఈ విచిత్ర పరిస్థితి!

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి** : వేసవిలో మద్యం ప్రియులు బీరు తాగడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ముఖ్యంగా బిజీ జీవితంలో కాస్త రిలాక్స్ అవ్వడానికి యువకులు బీరుకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తుంటారు. ఇక జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని వైన్ షాపులలో కింగ్ ఫిషర్ బీర్లు దొరకవు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి నెలకొంది. కానీ గొలుసుకట్టు మద్యం దుకాణాలతోపాటు చిల్లర దుకాణాల్లో మాత్రం అధిక ధరలకు పుష్కలంగా దొరుకుతాయి kf బీర్లు. ఈ విచిత్ర పరిస్థితికి అధికారుల కారణమా? మరి ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే విషయం మాత్రం తెలియడం లేదు. కొందరు బహిరంగంగానే అధికారుల నిర్లక్ష్యమని చెబుతున్నారు.

**కేఎఫ్ మద్యం ప్రియులకు ఏటా షాకే..**

అత్యంత ప్రీమియంగా ప్రేమించే KF బీరును వైన్ షాప్ యాజమాన్యం అంతా కూడా ఒక్కటిగా సిండికేట్ అయ్యి, బెల్ట్ షాపులకు KF బీర్లను ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పాలకుర్తి పరిధిలో ఈ విషయం అందరికీ తెలిసినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంటారు. ఏదో నామమాత్రంగా చర్యలు తీసుకొని మరల ఏమీ తెలియనట్లుగా ఉంటారు. ఒక్క కేఎఫ్ బీర్లకి ఈ పరిస్థితి. మిగతా బీర్లు మార్జిన్ లో ఎక్కువ లాభం వచ్చే RC, knock , 5000 లాంటివి మాత్రమే అమ్ముతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా కూడా KF (కింగ్ ఫిషర్) బీర్ దొరుకుతుంది కానీ పాలకుర్తిలో మాత్రం దొరకదని మద్యం తాగే మద్యం ప్రియులు అసహనంతో గుసగుసలాడుతారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీర్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నప్పుడు.. ఇక్కడ ఇలాంటి పరిస్థితి ఉండడం పై పెదవి విరుస్తున్నారు. పాలకుర్తిలో మాత్రమే KF ఎందుకు దొరకదని మరి కొందరు బలంగా వాదిస్తున్నారు కూడా. అయినా వారి మాటలను పట్టించుకునే వారే కరువయ్యారు. గత 4, 5 సంవత్సరాల నుండి ఇదే పద్ధతి అందరి వాపోతున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా మాట్లాడేందుకు నిరాకరించారు. అమ్మడం లేదన్న విషయం తమ దృష్టికి రాలేదని చెబుతున్నారు.



## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి

**హైదరాబాద్, పాలకుర్తి వాణి** : తెలంగాణ రాష్ట్ర ఐటీ,ఇండస్ట్రీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.వారితో పాటు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్,వాకిటి శ్రీహరిలను కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సమస్యలు,పలు ముఖ్య అంశాలపై మంత్రులతో చర్చించినట్లు సమాచారం.అలాగే పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని మంత్రులను కోరినట్లు తెలిసింది. మంత్రులు సానుకూలంగా స్పందించి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడైంది.



## అకాల వర్షంతో కకావికలం

**జనగామ, పాలకుర్తి వాణి** : మంగళవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షంతో రైతన్నలు కుదేలయ్యారు. ముఖ్యంగా మొక్కజొన్న, వరి పంటకు అపార నష్టం వాటిల్లింది. జనగామ మార్కెట్లో ఉన్న మొక్కజొన్న ధాన్యం రాశులు వర్షాలకు కొట్టుకుపోయాయి. ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ‘పాలకుర్తి వాణి’ కథనానికి స్పందన

### ప్రజా ప్రతినిధుల చొరవతో బాగైనా వీధి రోడ్డు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి** : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఓ కాలనీ రోడ్డు బాగా లేకపోవడంతో 'పాలకుర్తి వాణి' దినపత్రికలో కథనాలు ప్రచురితమయ్యాయి. జనగామ రోడ్డు నుంచి చారగుండ్ల మల్లయ్య కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని వార్త వచ్చింది. ఈ కథనానికి పాలకుర్తి పట్టణ సర్పంచి కమ్మగారి విజయ నాగన్న గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు సమష్టిగా స్పందించారు. జెసిబి సహకారంతో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించేలా దగ్గరుండి చర్యలు చేపట్టారు. దీంతో రోడ్డు విశాలంగా మారింది. దినపత్రికకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి


**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, పాలకుర్తి వాణి : ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. 232 ఆర్జీలను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పలు అంశాల పైన సమీక్ష నిర్వహించారు.







# ఆదర్శంగా కుటుంబ భరోసా పథకం

**జనగామ, పాలకుర్తి వాణి :** దేశంలోని వృత్తి దారులకు కుటుంబ భరోసా భీమా పథకం ఆదర్శంగా నిలుస్తుందని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో మసురం పద్మ అనే మహిళా ఫోటోగ్రాఫర్ మృతిచెందన వారి కుటుంబ సభ్యులు మాసురం ప్రకాష్ సీనియర్ ఫోటోగ్రాఫర్ కు రూపాయలు నాలుగు లక్షల పదివేలు కుటుంబ భరోసా పథకం ద్వారా అందించారు. జిల్లా సంఘం నుండి పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాముని రాము మాట్లాడుతూ.. ఒక ఫోటోగ్రాఫర్ వృత్తిలో ఉంటూ అకాల మరణం చెందిన ప్రతి కుటుంబానికి రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లందరూ ఈ పథకంలో భాగస్వాములై సహకారం అందిస్తారని అన్నారు. ఇది అనేక రాష్ట్రాలకు సంఘాలకు ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబ భరోసా పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొంపల్లి భాస్కర్ కోశాధికారి కృష్ణ, ముఖ్య సలహాదారుడు గోలి చంద్రప్రకాష్, క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ దేవేందర్, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ , సీనియర్ ఫోటోగ్రాఫర్స్ లింగమూర్తి, చంద్రమౌళి, ఫారూక్,డీపీఏ ఉపాధ్యక్షుడు: జనార్ధన్, ఫోటోగ్రాఫర్లు ఉమేష్, రాజు, సాయి, శేఖర్ భాస్కర్, రేవంత్, పర్షరం తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ అధ్యక్షుడిగా ఇంద్రారెడ్డి




**కొడకండ్ల, పాలకుర్తి వాణి :** తెలంగాణ రేషన్ డీలర్ సంక్షేమ సంఘం కొడకండ్ల మండల అధ్యక్షునిగా వై.ఇంద్రా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని రేషన్ డీలర్లందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన అధ్యక్షునిగా ఇంద్రారెడ్డి ని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ డీలర్ల సంక్షేమ కోసం, వారి సమస్యల సాధన కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు.

# ఎస్సై యాకూబ్ హుస్సేన్ పదవీ విరమణ



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ యాకూబ్ హుస్సేన పదవీ విరమణ చేశారు. సహచర పోలీసులు ఆయనను సత్కరించారు. హుస్సేన్ 1984 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్గా పోలీసుశాఖలో చేరి, వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ క్రమంగా పదోన్నతులు పొందారు. 2010లో హెడ్ కానిస్టేబుల్గా, 2018లో ఏఎస్ఐగా, 2020లో ఎస్ఐగా పదోన్నతి పొంది తమ సేవలను విజయవంతంగా కొనసాగించారు. 2022లో పాలకుర్తి పోలీస్ స్టేషన్కు ఎస్ఐగా వచ్చి విధులు నిర్వహించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య , సీఐ జనకిరాం రెడ్డి (పాలకుర్తి), ఎస్ఐ పవన్కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికతో గ్రామాల్లో ఐక్యమత్యం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** ఆధ్యాత్మిక తో గ్రామాల్లో ఐక్యమత్యం పెరుగుతుందని రిటైర్డ్ జిల్లా జడ్జి బత్తుల సత్తయ్య అన్నారు. ఇరవెన్ను గ్రామంలోని శ్రీ ఆంజనేయ ఆలయ పునర్ ప్రతిష్టాపన మహోత్సవం లో ఆయన పాల్గొన్నారు. మాట్లాడుతూ.. యువత మంచి వైపు నడిచేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామాల్లో ఆలయనిర్మానాలు ఎంతో అవసరమన్నారు. సర్పంచ్ కుమారస్వామి , ఉప సర్పంచ్ గోనె అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమేశ్వర్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు మహేందర్, పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ భాస్కర్, సిపిఎం మండల నాయకుడు మదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశ్కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది పురస్కార వేడుకల సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కరా అవార్డు జనగాం జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా విద్య బోధన చేస్తున్న వోమ ప్రకాష్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ అవార్డు అందుకున్నారు. సందర్భంగా రాష్ట్ర భాషో ఉపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో ప్రకాష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# ఉచిత కంటి వైద్య శిబిరం



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** అరైవ్ అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీఐ జానకి రామ్ రెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341